# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 211 | హైదరాబాద్ | గురువారం | 14- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## జార్ఖండ్‌లో తొలిదశ
# ఎన్నికలు పూర్తి

- మధ్యాహ్నం 3 వరకు 59.28 శాతం పోలింగ్



**రాంచీ,నవంబర్13ప్రజాక్షేత్రం:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ ప్రశాంతంగా సాగింతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 59.28 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇసి మిగతా 2లో..

# బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుంది

- సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్



**లక్నో, నవంబర్ 13 ప్రజాక్షేత్రం:** బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీర్పును ఆయన మిగతా 2లో...

## దేశంలో ఇక బుల్డోజర్
# న్యాయం చెల్లదు

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...



**న్యూఢిల్లీ,నవంబర్13 ప్రజాక్షేత్రం:** బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో మిగతా 2లో..

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

- దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ



**పాట్నా,నవంబర్13ప్రజాక్షేత్రం:** త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యులకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మిగతా 2లో..

## జమ్ముకశ్మీర్ పెరుగుతున్న
# ఉగ్ర కార్యకలాపాలు

- స్థానికుల నుంచి సహకారం అందుతుందని సైనికుల అంచనా
- భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు



**జమ్ముకశ్మీర్, నవంబర్ 13ప్రజాక్షేత్రం:** జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ మిగతా 2లో..

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

- రేవంత్ భరత్ పట్టడం ఖాయం
- వారి అల్లుళ్ల ప్రయోజనాల కోసం ఫార్మా విలేజ్‌లు
- ఫార్ములా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు
- రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 13ప్రజాక్షేత్రం:** సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో..

# పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్,నవంబర్13ప్రజాక్షేత్రం:** భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం మిగతా 2లో...

## వికారాబాద్ ఘటనపై
# ప్రభుత్వం సీరియస్

- కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు
- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి



**హైదరాబాద్,నవంబర్13ప్రజాక్షేత్రం:** వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల మిగతా 2లో...

# వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

మెదటిపేజీ తరువాయి

రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు. తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే భూసేకరణ కీలకమని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని భట్టి స్పష్టం చేశారు. కొడంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని, రూరల్ ఏరియాకు అభివృద్ధిని విస్తరింపజేస్తామని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము ప్రజల పక్షాన పోరాడామని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తరహాలో వ్యవహరించలేదని బీఆర్ఎస్ తీరుపై భట్టి మండిపడ్డారు. ఉద్యమంలో కూడా అమాయకులను రెచ్చగొట్టా రని, మీ కోసం అమాయక ప్రజలు బలి కావాలా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారితో పాటు దాడికి ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పాల్గొన్న వారిని విడిచిపెట్టమని.. అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్‌తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే.. వారు ఎక్కడ దాక్కున్న రప్పించి జైలుకు పంపిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ పత్తి కొనుగోళ్లపై నెలకొన్న సందిగ్ధంపై నోరు మెదపడం లేదని.. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కనీసం పత్తికి మద్దతు ధర గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. నోరు తెరిస్తే మూసీ ప్రక్షాళను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారు తప్ప రైతుల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నవారిని గుర్తించి.. ఆ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతుల పేరుతో కొందరు పింక్ కలర్ ముసుగు వేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటన వెనక ఎవరున్నారో బయటపెడతామని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి హాజరైన మంత్రి.. భూములు, ఇళ్ల సమస్యలు, హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇళ్ల గురించి అధికంగా దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 24 లక్షల ఇళ్లు పేదలకు ఇస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఆయన చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే రోల్ మోడల్‌గా కొత్త ఆర్‌వోఆర్ చట్టం తీసుకు వస్తామన్నారు. రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతుల రుణమాఫీ చేయాల్సి ఉందని, డిసెంబర్ 9వ తేదీ లోపు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుంది

మెదటిపేజీ తరువాయి

స్వాగతించారు. ఇకపై పేదల ఇళ్లను కూల్చివేయలేరంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నవంబర్ 20న ఉప ఎన్నికలు జరుగనున్న కాన్పూర్‌లోని సిసామావు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. 'సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీకు తెలిసి ఉండాలి. ఈ ప్రభుత్వానికి ప్రతీకగా మారిన బుల్డోజర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యానించింది. ఈ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు' అని అన్నారు. కాగా, ఇళ్లు కూలగొట్టే వారి నుంచి ఏమి ఆశించాలి? అని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. 'ఇప్పుడు వారి బుల్డోజర్ గ్యారేజ్‌లో ఉంటుంది. పేదల ఇల్లు ధ్వంసం చేయలేరు' అని అన్నారు. సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్న కవి ప్రదీప్ పంక్తులను కూడా అఖిలేష్ యాదవ్ ప్రస్తావించారు. 'ప్రతి ఒక్కరూ ఇంటి కోసం కలలు కంటారు. ఆ ఇంటి కల నెరవేర్చుకోవాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు' అని అన్నారు. సీఎం యోగి ప్రభుత్వంపై ఇంతకంటే బలమైన విమర్శలు ఉండబోవని మండిపడ్డారు.

## జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు

మెదటిపేజీ తరువాయి

పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.

## సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

మెదటిపేజీ తరువాయి

సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్టులు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఫార్మా సిటీ నిర్ణయం తీసుకున్నామని మాజీ మంత్రి చెప్పారు. అయితే సీఎం సొంత అల్లుడు సత్యనారాయణ రెడ్డి మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీ విస్తరణ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్ళని రేవంత్.. మెడికవర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మాత్రం వెళ్తారన్నారు. తనపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.. ఐజీ దాడి జరిగిందంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## జార్ఖండ్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తి

మెదటిపేజీ తరువాయి

సమాచారం ప్రకారం.. సరాయికేలా-ఖర్సావాలో అత్యధికంగా 66.38 శాతం పోలింగ్‌తో ముందంజలో ఉండగా, లోహర్‌దాగా, సిమ్‌దేగా నియోజకవర్గాలు వరుసగా 65.99శాతం, 64.31శాతాలలో రెండవ స్థానంలో కొనసాగుతున్నాయి. రాంచీలో అత్యల్పంగా 53శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి పేర్కొంది. ÷రిలిదశలో ప్రముఖ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ధోనీ రాంచీలో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పోలింగ్ కొనసాగుతోందని, డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 46.25 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన భార్య కల్పనా సోరెన్‌లు రాంచీలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు జార్ఖండ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని హేమంత్ సోరెన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గుమ్లా నియోజకవర్గం 52.11 శాతం పోలింగ్‌తో ముందంజలో కొనసాగుతుండగా, లోహర్‌దాగా, ఖుంటిలు వరుసగా 51.53 శాతం, 51.37 శాతం పోలింగ్‌తో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు ఇసి తెలిపింది. రాష్ట్ర రాజధాని రాంచీలో మధ్యాహ్నం సమయానికి అత్యల్పంగా 40.98శాతం పోలింగ్ మాత్రమే నమోదైందని పేర్కొంది. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ సీట్లలో 43 స్థానాలకు నేడు తొలిదశలో ఓటింగ్ కొనసాగుతోంది. మరో 38 స్థానాలకు నవంబర్ 20న రెండవ దశలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్‌కు అనుమతించారు. కొన్ని బూత్‌ల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. భద్రత కోసం 200కుపైగా కంపెనీల భద్రత దళాలను మోహరించారు. బుధవారం దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ స్థానాలు, కేరళలో వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది, రాజస్థాన్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అస్సాంలో ఐదు, బీహార్, పంజాబ్‌ల్లో నాలుగేసి స్థానాలు, కర్ణాటకలో మూడు, కేరళ, మధ్యప్రదేశ్‌ల్లో రెండేసి స్థానాలకు, ఛత్తీస్‌గఢ్, గుజరాజ్, మేఘాలయలో ఒకొక్క స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

మెదటిపేజీ తరువాయి

అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట నవంబర్ 13 (ప్రజాక్షేత్రం)

దమ్మపేట మండలం నాచారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులుజారె ఆదినారాయణ గారు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జీసీసీ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించి తరుగు తేమశాతం తదితర విషయాలలో జాగ్రత్తలు పాటించి కొనుగోలు జరపాలన్నారు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- సాధారణ ధాన్యానికి 2300/- అలాగే సన్నరకం ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు 500/- రూపాయలు అదనంగా బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని రైతులు గమనించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ గారు, సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు గారు, వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప గారు, తహసిల్దార్ నరేష్ గారు, జిసిసి డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, పలువురు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

మెదటిపేజీ తరువాయి

మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధానమంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు. దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటా యి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్లమంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబా లు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

మెదటిపేజీ తరువాయి

అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికా రులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే ప్రక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలు వరిం చింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.' కార్య నిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చి వేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజ మానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటవరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మా ణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందు పరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వ నాథన్ లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోద యోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అను మతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశ మైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పు బట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరి కాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.

## జగ్గారం గ్రామంలో ప్రశాంతంగా జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

దమ్మపేట నవంబర్ 13 (ప్రజాక్షేత్రం)

జగ్గారం గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )ను ఎన్యుమరేటర్ ఇంటింటికి తిరిగి వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు జగ్గారం (గుర్వాయిగూడెం) మారుమూల గిరిజన గ్రామంలో ప్రజలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఎన్యుమరేటర్ .లోకేశ్వర రావు గారికి పూర్తి సహకారం గ్రామ ప్రజలు అందించారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారం శ్రీరాములు మరియు మడకం నరసింహారావు ,కారం మహేష్ తదితరులు ఉన్నారు.



## వైభవంగా అయ్యప్ప పడిపూజ



అశ్వరావుపేట నవంబర్ 13 (ప్రజాక్షేత్రం)

భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట మండలం పాకాలగూడెం గ్రామంలో ముళ్ళపూడి రమేష్ ఇంటి వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతమంతా భజనలతో శరణుఘోషలతో మారుమ్రోగింది. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు నాగుల కాంతారావు, సాధు శ్రీను, రామాలయ అర్చకులు రమేష్ చంద్ర, పలువురు భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## "రాజమహేంద్రవరం - అనకాపల్లిబీ రాయచోటి - కడప జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్" - అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం.రమేష్.



**అనకాపల్లి, నవంబర్ 13(ప్రజాక్షేత్రం):**

జాతీయ రహదారి 16వ నెంబర్ లోని రాజమహేంద్రవరం నుంచి అనకాపల్లి వరకు ఉన్న నాలుగు వరుసల రహదారిని ఆరు వరసల రహదారిగా, జాతీయ రహదారి 40 లోని రాయచోటి-కడప రహదారిలో నాలుగు వరసలుగా టన్నెల్ తో కూడిన రహదారి నిర్మాణానికి అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలు ఆమోదించడం జరిగిందని కేంద్ర రహదారుల, జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ లేఖ ద్వారా తెలిపారని ఎం.పి. డాక్టర్ సి.ఎం.రమేష్ తెలిపారు.జాతీయ రహదారి 16 పరిధిలోని అనకాపల్లి-అన్నవరం-దివాన్ చెరువు కి.మీ.741.255 నుంచి కి.మీ.903.000 సెక్షన్లో నాలుగు వరుసల రహదారిని ఆరు వరుసల రహదారిగా విస్తరింపజేయడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ (%ణ్గా=%) ను సంబంధిత కన్సల్టెంట్ కు అందజేశారని, అదేవిధంగా జతీయ రహదారి 40లో రాయచోటి-కడప కి.మీ.211/500 నుంచి 217/200 సెక్షన్లో నలుగు వరుసల రహదారి టన్నెల్ నిర్మాణం 2024-24 సం. వార్షిక ప్రణాళికలో చేర్చబడిందని, టన్నెల్ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు అవసరం ఉన్నందున, అటవీ శాఖ నుంచి అలైన్మెంట్ అనుమతులు వచ్చిన తరువాత టన్నెల్తో కూడిన నాలుగు వరుసల రహదారి నిర్మాణ ప్రతిపాదనలు చేపట్టడం జరుగుతుందని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారని ఎం.పీ. డక్టర్ సి.ఎం. రమేష్ తెలియజేశారు.

## ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు మరింత కృషి చేయాలి

- పద్మనాభం మండలం నర్సాపురం లేఅవుట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్టణం(పద్మనాభం), నవంబర్ 13(ప్రజాక్షేత్రం):**

పీఎం ఆవాస్ యోజన - ఎన్టీఆర్ నగరాల లేఅవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పద్మనాభం మండలం నర్సాపురం గ్రామంలోని లేఅవుట్ ను బుధవారం ఆయన సందర్శించారు. నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అప్రోచ్ రోడ్లు, డ్రెయిన్లు, ఇళ్ల నిర్మాణాల పనులను పరిశీలించిన ఆయన అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా ఇంకా నిర్మాణాలు చేయాల్సి ఉందని, అధికారులు గుత్తేదార్ల సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. మొత్తం లేఅవుట్లో 4,200 ఇళ్లు మంజూరు కాగా 495 ఇళ్లు పూర్తి అయ్యాయని, మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పీడీ కలెక్టర్ కు వివరించారు. స్టేజ్ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయటం ద్వారా లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ అవసరాలకు సరిపడా మెటీరియల్ ఉందా లేదా అనే అంశాలను అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.పర్యటనలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, ఈఈ, డీఈలు, ఏఈలు, లేఅవుట్ ఇన్చార్జిలు తదితరులు ఉన్నారు.

## రూ 30 లక్షలు డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా

- వెలుగు సిబ్బంది, గోవాడ బ్యాంకు అధికారులు కుమ్మక్కై స్వాహా చేశారని ఆరోపణలు
- చోడవరం పోలీసులకు ఫిర్యాదు



**చోడవరం, అనకాపల్లి జిల్లా నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**

మండలములోని సింహాద్రిపురం, సబ్బవరపు వారి కల్లాలు, తదితర గ్రామాల్లో డ్వాక్రా మహిళా సభ్యులను మోసగించి వెలుగు వి ఓ ఏ వరలక్ష్మి , సీసీ తాతబాబు బ్యాంక్ అధికారుల సహాయంతో సుమారు రూ 30 లక్షలు వరకు స్వాహా చేశారు. డ్వాక్రా సిఎ, సీసీ గోవాడ బ్యాంకు అధికారుల సహకారంతో స్వాహ చేశారని పలు డ్వాక్రా సంఘాల సభ్యులు చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొన్ని సంఘాలు రుణాలు పక్క దారి, మరి కొందరు సభ్యులకు తెలియకుండానే రుణాలు తో లక్షలాది రూపాయలు స్వాహా చేశారు. విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆ డ్వాక్రా సంఘాల నాయకులు హెచ్చరించారు. భార్య డబ్బులు భర్తకు కూడా ఇవ్వని బ్యాంకు సిబ్బంది డ్వాక్రా మహిళల సొమ్ము వారు లేకుండా ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆ డ్వాక్రా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ చేపడుతున్న అనకాపల్లి డివో, మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రమాద శాత్తు విద్యుత్ ఘాతంతో మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడు బాణోత్ తరుణ్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే అందుకోవాలి
- జి.ఓ నెం 51ని వెంటనే రద్దు చేయాలి.
- మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.



**ములకలపల్లి ప్రజాక్షేత్రం (నవంబర్ 13):**

ప్రమాదవశత్తు గ్రామపంచాయతీ కార్మికుడు బాణోత్ తరుణ్ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏండి యూసుఫ్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్మికుడు బాణోత్ తరుణ్ మరణానికి గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రహదారి పై నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూలురుపాడు మండలం చింతల తండా గ్రామ పంచాయతీ లో మల్టీ పర్పస్ వర్కర్గా విధులలో భాగంగా బాణోత్ తరుణ్ విధి దీపాలు మార్చడానికి కరెంటు స్తంభాం ఎక్కి అమరుస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైరు తగిలి అక్కడే మరణించాడు మరణించిన గ్రామ పంచాయతీ కార్మికుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకొచ్చి గ్రామపంచాయతీ కార్మికులతో చేయలేని పనులు కార్మికులతో చేపిస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు అనేకమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని,కార్మికుల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. యువకులు ఉన్నత చదువులు చదువుకోని ప్రభుత్వ ఉద్యోగాలు రాక గ్రామ పంచాయతీ కార్మికులుగా అవతారం ఎత్తి విధులు నిర్వహిస్తుంటే ప్రభుత్వం మల్టీ పర్పస్ విధానం వల్ల కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అన్నారు.గ్రామ పంచాయతీ కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువైందని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుడు బాణోత్ తరుణ్ మరణానికి కారకులైన స్థానిక అధికారుల పై చర్యలు తీసుకోని తన కుటుంబాని ప్రభుత్వం బారోస కల్పించి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్ పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ కార్మిక జేఏసీ నాయకులు గంటా శ్రీనివాసరావు, చిక్కుల శ్రీనివాస్, వగ్గేల దారయ్య, మేకల రమేష్, కనకం చిన్నయ్య,ఏసుబాబు,బత్తుల సంజీవరావు,కుంజా రవి, బాబురావు,పోక్కిలి నరేష్,కొక్కెరగడ్డ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

- ఎకరాకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి
- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్

**ఓర్వకల్ నవంబర్ 13 ప్రజాక్షేత్రం**



ఈరోజు ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ పోరుయాత్ర కార్యక్రమం సందర్భంగా 3 వ రోజు గుట్టపాడు కొంతలపాడు ఉయ్యాలవాడ శకునాల గ్రామాలలో జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మండల నాయకులు బి చంద్రబాబు నాయుడు ఎస్ మధుసూదన్ మద్దిలేటి చాంద్ బాషా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హాయంలో మండలంలో పరిశ్రమల హబ్ కొరకు ఏపీఐఐసీ పేరుతో గుట్టపాడు కొంతలపాడు మీది వేముల ఉయ్యాలవాడ మరికొన్ని గ్రామాలలో వేలాది ఎకరాల భూములు పరిశ్రమల కొరకు తీసుకున్నారని అన్నారు అందులో భూములు కోల్పోయిన రైతులు నేటికీ నష్ట పరిహారం రాక అనేకమంది ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ భూములు తీసుకుని సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదని గ్రామాల్లో రైతులు వాపోతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు కూటమి ప్రభుత్వం ఏపీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులందరికీ ఎకరాకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు రేపు 14 వ తారీఖున ప్రజా సమస్యలపై జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నాలో రైతులు కార్మికులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాసుం భాష మహబూబ్ బాషా చిన్న మద్దిలేటి రైతులు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలి

**నిజామాబాద్ నవంబర్:13(ప్రజాక్షేత్రం):**

మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలి అని బుధవారం ఆలూర్ మండలం ఎమ్మార్వో,ఎంఈఓ వార్లని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆలూర్ మండల కార్యదర్శి ఇడగోటి సాయిలు మాట్లాడుతూ ఆర్మూర్ ప్రభుత్వ బాలికల పాఠశాల యందు మధ్యాహ్న భోజన కార్మికురాలు సుజాతను బియ్యంలో పురుగులు ఉన్నాయని నేపంతో తొలగించడం జరిగింది.బలమైన కారణం లేకుండా తొలగించిన కార్మికురాలను విధుల్లోకి తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా





పిలుపునివ్వడంతో అక్రమ తొలగింపు ఆపాలనిహెచ్ఎం వనజ రెడ్డి,డిస్మిస్ చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తా ఉన్నాము లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ చేసి ధర్నా నిర్వహిస్తామని తెలియ జేయడం జరుగుతుంది.కొండగంగాధర్ జిల్లా ఎండిఎం మరి వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఒకపక్క బిల్లులూ రాక నిత్యవసర సరుకులు ఆకాశాన్నంటుతున్న సందర్భంగా మొలుగుతున్న నక్కపై తాటికాయ పడ్డట్టు ఉంది.కావున సమస్య పరిష్కారం కొరకు ప్రయత్నాలు చేయాలి కానీ ఒంటెద్దు పోకడ పనికిరాదని అన్నారు.

## విద్యుత్ శాఖ ఆద్వర్యంలో రైతు పోలం బాట

**నిజామాబాద్ నవంబర్:13(ప్రజాక్షేత్రం):**




నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో బుధవారం రైతు పోలం బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ అదికారులు పాల్గోన్నారు.ఈకార్యక్రమంలో నిజామాబాద్ టెక్నికల్ ఆపిసర్(డీఈటి) రమేష్ పాల్గోని వారు మాట్లాడుతు రైతులు విద్యుత్ వాడకం విషయాల్లో ఏలాంటి జాగ్రత్తాలు తీసుకోవాలి ఏదైనా సమస్య ఉంటే విద్యుత్ టోల్ ప్రి నంబర్ కి ఫోన్ ద్వారా,లేదా మా విద్యుత్ సిబ్బంది వారికి తెలియజేయాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ప్రతి రైతు తన పంట పోలంలోని మోటర్ వద్ద కెపాసిటర్ ను బిగించు కోవాలని,ఆలా బిగించుకుంటే దానివల్ల కలిగి ఉపయోగాలు సవివరంగా రైతులకు వివరించడం జరిగింది.విద్యుతు దగ్గర ఎప్పుడు కుడా ఆజాగ్రత్తాగా ఉండకుడాదు అని,రైతులు తామ ట్రాన్స్ పార్మర్లను కాలి పోకుండా చూసుకోవాలని,ఎదైనా సమస్య ఉంటే మా విద్యుత్ శాఖ ఆదికారులు ఎప్పుడు ఆందుబాటులో ఉంటారు,అని ప్రతి ఓక్క రైతుకు ఆవగహన కల్పించాలని, తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ టెక్నికల్ ఆపిసర్ (డీఈటి) ఎం రమేష్,ఏడిఏ ప్రశాంత్ రెడ్డి గారు ఏఈ శ్రీనివాస్,సబ్ఇంజనీర్స్ అరుణ్ మరియు నాగరాజు,బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచ్ ద్యాగ సరీన్, మాజి ఉపసర్పంచ్ బాగాజీ లక్ష్మణ్,రైతులు కుమ్మరి సంజీవ్,శ్రీకాంత్, మహేష్,గంగాదర్, రవి,లక్ష్మణ్,గణేష్తో పాటు గ్రామ అభి వృద్ధి కమిటీ సభ్యులు గ్రామ రైతులు,లైన్మెన్లు రాజేందర్ రమేష్ వినోకర్ లైన్ స్పెక్టర్ గౌస్ మరియు,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుల కుటుంబానికి అండగా బీఆర్ఎస్



**అశ్వరావుపేట నవంబర్ 13 (ప్రజాక్షేత్రం)**

అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామంలో పూరిల్లు దగ్ధమై నిర్వాసితులైన పింగుల రాము కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు. బాధితుల కుటుంబానికి నిత్యవసర సరుకులు, 2 బాగ్స్ బియ్యం, వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు, కూరగాయలు పంపిణీ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి డబల్ బెడ్ రూమ్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి లిశ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు తన అభిమానులకులికాంగ్రెస్ కార్యకర్తలకి కీలక విజ్ఞప్తి

**అశ్వరావుపేట నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**



ఈనెల 15వ తారీఖున తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబర కార్యక్రమాలను నిర్వహించవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం కేక్ కటింగ్ లాంటి కార్యక్రమా లు నిర్వహించవద్దని రాష్ట్రమంత్రి తుమ్మల గారు విజ్ఞప్తి చేశారు. 40 సంవ త్సరాల తన రాజకీయ జీవితంలో తెలుగు ప్రజలు తనపై చూపించిన అభి మానంతో జిల్లా సమగ్ర అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని భవిష్యత్తులో కూడా మీ ప్రేమ అభిమానాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోపాటు జిల్లాలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీరామచంద్రుడు దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.

## శుభకార్యాలకు భారీగా తగ్గిన ఆర్టీసీ బస్సు అద్దె రేట్లు



**ఆర్మూర్ నవంబర్:13(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్టీసీ బస్సులు శుభకార్యాలకు అద్దెకు రేట్లు తగ్గించామని బుధవారం డిపో మేనేజర్ రవికుమార్ తెలిపారు. అలాగే మునుపు ఉన్న రేట్ల కంటే ఇప్పుడు చాలావరకు తగ్గించామని శుభకార్యాలకు ప్రజలు వినియోగించుకునే వాళ్ళు బస్ డిపో ని సంప్రదించాలని కోరారు.పల్లె వెలుగు,ఎక్స్ప్రెస్, డీలక్స్,సూపర్ లగ్జరీ వంటి బస్సుల రేట్లను తగ్గించామని ఈ బస్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డిఎంహెచ్ఓ
- ఓపి సేవలు ఇంకా మెరుగుపడాలి.
- ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలి.
- పాము కాటు, కుక్క కాటు మందులు అందుబాటులో ఉండేలా చూడాలి.



**పెద్దేముల్ నవంబర్ 13(ప్రజాక్షేత్రం):**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్ఓ) "వెంకటరావణ" డాక్టర్లకు సూచించారు. బుధవారం సాధారణ విధుల్లో భాగంగా,జిల్లా వైద్య



అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో, పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ నేపథ్యంలో పలు రికార్డులను పరిశీలించి, నిత్యం ఎంతమంది రోగులు వస్తారు, ఏ వ్యాధులకు సంబంధించి ఎంతమంది వస్తున్నారో... వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రక్త నమూనా సేకరణ గదిని, ఫార్మా గదిని తనిఖీ చేసి, నిత్యం రక్త పరీక్షలు జరిగేలా చూడాలని, కాలం చెల్లిన మందులు ఆసుపత్రి నుండి తొలగించేలా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆసుపత్రిలో ఓపి సేవలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని ఆయన సూచించారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా సిబ్బంది సమయానికి ఆసుపత్రికి చేరుకొని, రోగులకు అందుబాటులో ఉండే విధంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎవరైనా ప్రమాదవశత్తూ.. పాము కాటుకు, కుక్క కాటుకు గురైనట్లయితే వాళ్లకు సరియైన చికిత్సను అందించేందుకు ఎల్లప్పుడూ మందులు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పల్లె దావాఖానలో నిత్యం వైద్యులు వండే విధంగా చూసుకోవాలని డాక్టర్లు.. బుచ్చిబాబు, వెంకట సాయి లకు సూచించారు. ఈ సందర్భంలో నిరుపయోగంగా ఉన్న పాత ఆసుపత్రిని తొలగించేందుకు తగు చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి వెంకట రావణ, డిఐఓ %డ% డిడిఓ డాక్టర్ బుచ్చిబాబు, మండల వైద్యాధికా రి వెంకట సాయి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృత్తుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా.






**నర్సాపూర్ నియోజకవర్గ (ప్రజాక్షేత్రం) నవంబర్, 13.**

శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన జడ్పిటిసి, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మీ కుటుంబాలకు ఎల్లవేళలా పిల్లుట్ల గ్రామానికి ఏ ఆపాత వచ్చిన నేనుంటానని భరోసా ఇచ్చాడు కుర్రాల స్వామి మరణించిన విషయం తెలుసుకొని ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశాడు మరియు కొత్తపల్లి నర్సింలు మరణించిన విషయం తెలుసుకొని ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం చేశాడు ఈ కార్యక్రమంలో శివంపేట మండల నాయకుడు చింత స్వామి పిల్లుట్ల గ్రామ కమిటీ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ పిల్లుట్ల వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్ మాజీ ప్రెసిడెంట్ బబ్బురి వెంకటేష్ బుర్ర పోచ గౌడ్ పిల్లి శ్రీనివాస్ పెల్లి కృష్ణ గులేగారి రాములు గుర్రాల శంకర్ గుర్రాల బాలేష్ కమ్మరి సురేష్ పిల్లుట్ల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డప్పు వెంకటేష్ దాసరి భూమయ్య గుంద్రాతి భాష ఇంకా టిఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఏ ఆపద వచ్చిన ఏ ఆపద వచ్చిన పిల్లుట్ల టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటదని పిల్ల శివకుమార్ తెలిపారు

## వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన బండారి గంగాధర్



**నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 13. (ప్రజాక్షేత్రం)**

నర్సాపూర్ నియోజవర్గం శివంపేట కేంద్రనికి చెందిన రాజీపేట లక్ష్మి నరసమ్మ-రాములు ముదిరాజ్ గార్ల దంపతుల కూతురు భవాని వివాహానికి పుస్తె మెట్టెలు బహూకరించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు ప్రజల క్షేమమే తన ధ్యేయంగా భావించే నాయకుడు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.ఈ కార్యక్రమంలో ఈనాడు విలేకర్ వెంకటేష్ . రాములు . గణేష్ . బిజిఆర్ యువసేన సభ్యులు వధువు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ పి సంపత్ కుమార్ జీవీఎంసీ కమిషనర్

- నవంబర్ 26 విశాఖలో నిర్వహిస్తున్న రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రోచర్ ఆవిష్కరణ.
- రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రోచర్ ఆవిష్కరించిన గౌరవ విశాఖ నగర జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్



**విశాఖపట్నం, నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**

ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆలుమ్నీ అసోసియేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు పరిశోధకులు బోధన మరియు బోధనేతర సిబ్బంది, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ భీమ్ సేన వార్, టిఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసి డిహెచ్పిఎస్, దళిత, బీసీ, మైనారిటీ మరియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ విశాఖ నగర జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించే రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఆర్కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం నుండి వై ఎం సి ఏ వరకు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లిఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆలుమ్ని అసోసియేషన్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్, డాక్టర్ బి. మోహన్ బాబు, డాక్టర్ సుధీర్, డాక్టర్ శిరీష్ కుమార్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ సురేంద్ర, తదితరులు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆర్కే బీచ్ లో జరిగే రన్ ఫర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆరోజున ఉదయం 6 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ రిజిస్ట్రేషన్ ఉచితం తో పాటు హాజరైన ప్రతి ఒక్కరికి టీ షర్టు ఉచితంగా ఇవ్వబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన భీంగల్ ఎస్సై జి.మహేష్



**భీంగల్ నవంబర్:13(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండల పరిధిలో వివిధ కారణాల వల్ల పోగొట్టుకున్న ఐదు సెల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం ఫిర్యాదు దారులకు అందజేయడం జరిగిందని ఎస్సై జి. మహేష్ తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్లను అందజేసినందుకు ఎస్సైకి ధన్యవాదాలు తెలిపారు.

## నేడు నుండి లింబాద్రి గుట్ట జాతరకు స్పెషల్ బస్



**నిజామాబాద్ నవంబర్:13(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ బస్టాండ్ నందు భీంగల్ మండలంలోని లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి జాతరకు భక్తులకు ప్రత్యేక బస్ సౌకర్యం కల్పించామని ఆర్మూర్డిపో మేనేజర్ రవికుమార్ బుధవారం తెలిపారు.ఈ బస్సు సౌకర్యం గురు వారం ఉదయం నుండి భక్తులకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుం దని పేర్కొన్నారు. ఈ బస్సు సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# సైబర్ నేరాలపై అవగాహన


- ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి
- మాక్లూర్ ఎస్.ఐ రాజశేఖర్




**మాక్లూర్ నవంబర్ 13 (ప్రజాక్షేత్రం )**

సైబర్ నేరాలపై, ట్రాఫిక్ నియమాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్.ఐ రాజశేఖర్ అన్నారు . బుధవారం మాక్లూర్ మండలం ఐ.ఎం.ఎల్ డిపో లో సైబర్ నేరాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ కే.అడెల్లు మాట్లాడుతూ...సైబర్ మోసగాళ్ల మాయ మాటలను నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. ఆన్లైన్ లావాదేవీలు నిర్వహించేవారు తెలియని మెస్సేజ్లకు స్పందించవద్దని సూచించారు.ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, పాటించని యెడల సంభవించే ప్రమాదాల గురించి కార్మికుల కు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్. కే.ఆడేల్లు, కానిస్టేబుల్లు విజయ్ బాబు, గంగాధర్ పాల్గొన్నారు.

## అకాల వర్షం తడిసిన ధాన్యం



**దమ్మపేట నవంబర్ 13 (ప్రజాక్షేత్రం) :**

జీసీసీ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా వరిధాన్య రాశులు తడిసిముద్దయ్యాయి. బుధవారం కురిసిన అకాల వర్షంతో ఒకవైపు వరి ధాన్యపు రాశులు తడిచి ముద్దవుతున్నా మార్కెట్యార్డ్ సిబ్బంది బరకాలు లేవు అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీసీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ప్రయాణాన్ని ప్రారంభించిన తెలంగాణ పర్యాటన



**నాగార్జునసాగర్ నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**

120 కిలోమీటర్లు, 6 గంటల ప్రయాణంలో, నాగార్జున కొండ, నందికొండ, సలేశ్వరం నల్లమల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణం. ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు నిన్న పర్యాటకశాఖ ప్రారంభించింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జున సాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిన్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

**శంకర్ పల్లి నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**



శంకర్పల్లి మండల పరిషత్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెడ్ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్, రౌండ్ టేబుల్ ఇండియా 303 సంస్థల నుండి నిధులు పాఠశాల కోసం మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామ్రెడ్డి, కౌన్సిలర్ శ్వేత పాండురంగారెడ్డి, ఎంఈఓ అక్బర్, ఎమ్మార్వో సురేందర్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, బాలురు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సుజేందర్, ఉపాధ్యాయులు ఉదయశ్రీ, తహరలి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

**మద్దూరు నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**



కొనుగోలు కేంద్రాల్లోసేకరించిన వరి ధాన్యం మిల్లులకు తరలించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం మద్దూరు మండలంలోని దొరేపల్లి తండా, పల్లె గడ్డ తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమశాతం పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని చెప్పారు.

## శ్రీ లింబాద్రి లక్ష్మీ నృసింహాస్వామి జాతరకు పోలీసుల భారీ బందోబస్తు



**భీంగల్ నవంబర్ 13(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింబాద్రి లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఈనెల 15 జరిగే జాతరకు భక్తులు అత్యధికంగా వచ్చే అవకాశం ఉన్నందున బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆర్మూర్ ఏసిపి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా జాతరకు వచ్చే భక్తులకు భీంగల్ పోలీసు వారి తరఫున శుభాకాంక్షలు తెలిపారు. భీంగల్ పోలీస్ స్టేషన్లో సిఐ నవీన్ కుమార్, ఎస్సై జి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొత్తం 300 మంది పోలీసులతో పకడ్బందీగా జాతర బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆరుగురు సిఐలు, ఎస్సైలు 12 మంది లతో కలిపి మొత్తం 300 మంది సిబ్బంది జాతరలో పాల్గొంటున్నారు అని తెలిపారు. జాతర మొత్తం 50 సీసీ కెమెరాలతో రెండు కమాండ్ కంట్రోల్ లో వీక్షించడం జరుగుతుందని,గుట్టపై 20 కెమెరాలు గుట్ట క్రింద 10 కెమెరాలు భీంగల్ టౌన్ లో 20 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గుట్ట పైకి ఎలాంటి టూ వీలర్స్ గాని ఫోర్ వీలర్స్ కానీ అనుమతి లేదు అని పార్కింగ్ స్థలంలో సీరియల్ గా వెహికల్స్ పెట్టుకోవాలని తెలిపారు. ఎలాంటి విక్రయ కేంద్రాలు(షాప్స్) లకు గుట్టపైకి అనుమతి లేదు అని బీటీ రోడ్డుపైనే ఎలాంటి షాపులు ఉండకూడదు అని తెలిపారు. భక్తులు విలువైన వస్తువులను, ఆభరణాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని, కొత్తవారితో జాగ్రత్త వహించాలని దర్శనం సమయంలో క్యూ లైన్ పాటించాలని ఎవరిని దూషించకూడదని ఎవరైనా అనుమానిత వ్యక్తులు గాని అనుమానిత వస్తువులు గాని కనిపించిన దగ్గర్లో ఉన్న పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.జాతరకు మొత్తం ఆరు అవుట్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఏదైనా ఎమర్జెన్సీ సందర్భంలో అవుట్ పోస్ట్ పోలీస్ లను సంప్రదించగలరని కోరారు.భక్తులకు ఏమైనా ఎమర్జెన్సీగా సంప్రదించాలంటే డయల్ 100 కానీ,భీంగల్ పోలీస్ స్టేషన్ నెంబర్ లో 8712659766 గాని, ఎస్ హెచ్ ఓ భీంగల్-8712659866 గాని,సీఐ-భీంగల్ 8712659865 నంబర్లకు కాల్ చేయగలరు అని తెలిపారు.ఈ సమావేశంలో సీఐ నవీన్ కుమార్,ఎస్సై జి మహేష్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం చర్యలు..పలువురిపై వేటు



**ఆసిఫాబాద్ నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**

గురుకుల ఆశ్రమ పాఠశాల లలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు చర్యలకు ఉపక్రమించింది. మంచిర్యాలలోని సాయి కుంట గిరిజన ఆశ్రమ పాఠశాల ఫుడ్ పాయిజన్ ఘటనలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.గంగారం ను సస్పెండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పై అధికారులకు సమాచారం ఇవ్వని కారణంగా గంగారంపై సస్పెన్షన్ వేటు వేసినట్లుగా పేర్కొన్నారు. అటు ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వంట సమయంలో తీసుకోవాల్సిన మేర జాగ్రత్తలు తీసుకొని కారణంగా కుక్ హరికృష్ణ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కమల, పెంటయ్య లను బదిలీ చేస్తూ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చారు. సరైన పర్యవేక్షణ చేయలేదనే కారణంతో హెడ్మాస్టర్ డి. శ్రీనివాస్, ఏఎన్ఎం వి.సేవంతను బదిలీ చేశారు. ఘటనపై విచారణ కమిటీ నివేదిక ఆధారంగా వాంకిడి ఆశ్రమ పాఠశాల సిబ్బంది బదిలీ వేటు వేశారు.

## హెూటల్‌లో జీహెచ్ఎంసీ మేయర్ తనిఖీలు



**హైదరాబాద్,నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**

లక్డీకాపూల్ పరిధిలో ఉన్న హెూటల్స్ లో జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇప్పటికే ఆహార భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించని పలు హెూటల్స్ పై ఆహార భద్రత అధికారులతో కలిసి హెూటల్స్ లోని ఆహర పదార్థాలను పరిశీలించారు. మొఘల్ రెస్టారెంట్ లో ఆహార పదార్థాల తయారీని తనిఖీ చేసిన మేయర్ రెస్టారెంట్ కిచెన్ మెత్తం ఆపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాంసం నిల్వ చేయడంపై రెస్టారెంట్ యజమానిని నిలదీశారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. ఆహార భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించకపోతే క్రిమినల్ కేసులు పెడతామంటూ హెచ్చరించి, నివేదిక వచ్చిన తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మేయర్ పేర్కొన్నారు.

# మరో మూడు మున్సిపాలిటీలు

- రంగారెడ్డి జిల్లాలో ప్రస్తుతం 13 మున్సిపాలిటీలు
- త్వరలో చేవెళ్ల కందుకూరు, మహేశ్వరం, మున్సిపాలిటీలుగా రూపాంతరం




**రంగారెడ్డి, జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లాలో కొత్తగా మరో మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు కానున్నాయి. జిల్లా పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీలైన కందుకూరు, మహేశ్వరం, చేవెళ్లలను మున్సిపాలిటీలుగా మార్చాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులు ఆయా మేజర్ గ్రామపంచాయతీల పూర్తి వివరాలను క్రోడీకరించి మున్సిపాలిటీలుగా మార్చడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికను పంపించారు. దీంతో ప్రస్తుతం జిల్లాలోని 13 మున్సిపాలిటీలకు తోడుగా మరో 3 మున్సిపాలిటీలు రానుండడంతో జిల్లాలో మున్సిపాలిటీల సంఖ్య 16కు చేరనున్నది. హైదరాబాద్ శివారు ప్రాంతాలైన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు, మహేశ్వరంతోపాటు చేవెళ్లనూ మున్సిపాలిటీలుగా మార్చితే ఈ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని ప్రభుత్వం భావించింది. అలాగే, చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల హెడ్‌క్వార్టర్‌లు కూడా మున్సిపాలిటీలుగా మారనున్నాయి.

### చేవెళ్ల మున్సిపాలిటీలోకి వచ్చే గ్రామాలు..

చేవెళ్ల గ్రామపంచాయతీ పరిసరాల్లో ఉన్న కందవాడ, పలుగుపట్ల, మల్లారెడ్డిగూడ, మల్కాపూర్, కేసారం, ఇబ్రహీంపల్లి, దేవునిఎర్రవెల్లి, దామరగిద్ద, రామన్నగూడ, చేవెళ్ల గ్రామాలను కలిపి చేవెళ్ల మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

### మహేశ్వరం మున్సిపాలిటీ..

మహేశ్వరం గ్రామపంచాయతీ చుట్టుపక్కల ఉన్న మహేశ్వరం, తుమ్మలూరు, సిగిరిపురం, గంగారం, ఉప్పుగడ్డతండా, కేసీతండా, మోహబత్‌నగర్, ఎండీతండా, మన్సాన్‌పల్లి, గట్టుపల్లి, ఆకన్‌పల్లి, రాంచంద్రగూడ తదితర గ్రామాలను కలుపుతూ మహేశ్వరం మున్సిపాలిటీగా మార్చనున్నారు.

### కందుకూరు మున్సిపాలిటీ..

కందుకూరు గ్రామపంచాయతీ చుట్టుపక్కల ఉన్న కందుకూరు, కొత్తగూడం, కొత్తూరు, గూడూరు, బైరాగిగూడ, నేదునూరు, దెబ్బడగూడ, ఆకులమైలారం, మీర్‌ఖాన్‌పేట, బేగరికంచ, అన్నోజిగూడ, రాచులూరు, తిమ్మాపూర్, గుమ్మడవెల్లి, కటికపల్లి, జైత్వారం గ్రామాలను కలుపుతూ కందుకూరు మున్సిపాలిటీగా రూపాంతరం చెందనున్నది. అత్యధికంగా కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోకి 16 గ్రామపంచాయతీలు రానున్నాయి. ముఖ్యంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్‌సిటీని దృష్టిలో ఉంచుకుని మీరఖాన్‌పేట, ఆకులమైలారం, బేగరికంచ తదితర గ్రామాలను కందుకూరు గ్రామపంచాయతీలో కలుపుతూ మున్సిపాలిటీగా మార్చే యోచనలో ప్రభుత్వం ఉన్నది. ముఖ్యంగా జిల్లాలోని హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను కలుపుతూ.. మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తున్నది.

### జిల్లాలో 16కు చేరనున్న మున్సిపాలిటీలు..

ప్రస్తుతం రంగారెడ్డిజిల్లాలో 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటికితోడు కొత్తగా మరో 3 మున్సిపాలిటీలు ఏర్పాటవుతుండడంతో జిల్లాలో మున్సిపాలిటీల సంఖ్య 16కు చేరనున్నది. అలాగే, హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామాలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

# కుల సర్వేలో అధికారులకు తప్పని తిప్పలు..

**గండిపేట్ నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు ఆదిలోనే అవాంతరాలు ఎదురవుతున్నాయి. ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని చేపడుతున్నామని ప్రభుత్వం పైకి చెబుతున్నప్పటికీ ఇందులో ఏదో మతలబు ఉందేమో అన్న అనుమానాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలు వివరాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టే సర్వేకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని పైకి బీరాలు పోతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ మేర ప్రజల నుంచి స్పందన రావడం లేదనేది క్షేత్రస్థాయిలో వినిపిస్తున్న మాట. వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ప్రారంభించిన నేపథ్యంలో గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలలో ప్రజలు ఈ కార్యక్రమానికి సహకరించేందుకు నిరాకరిస్తున్నట్లు తెలుస్తుంది. ఆయా మున్సిపాలిటీలలోని పలు కాలనీలలో అధికారులు వివరాలు సేకరించేందుకు వెళ్తే ముఖం మీదే తలుపులు వేస్తూ అధికారులు చేపడుతున్నా సర్వేకు సహకరించడం లేదని వినికిడి. పలు చోట్ల చేదు అనుభవాలు ఎదురవుతున్నప్పటికీ అధికారులు మాత్రం అంతా సజావుగా జరుగుతున్నట్లుగా నమ్మబలుకుతున్నట్లు సమాచారం. 75 ప్రశ్నలతో కూడుకున్న సమగ్ర సర్వేలో అన్ని ప్రశ్నలకు ప్రజల నుంచి సరైన సమాధానాలు వస్తున్నట్లు కనిపించడం లేదు. దీంతో క్షేత్ర స్థాయిలో అధికారులు సర్వే వివరాలను మేనేజ్ చేస్తున్నారంటూ కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఆధార్, ఫోన్ నెంబర్, ఆర్థికపరంగా, ఉపాధిపరంగా వివరాలను అడుగుతుండటంతో ఎక్కడ ప్రభుత్వం తమకు వర్తింపజేయాల్సిన సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తారేమోన్న సందేహాన్నిప్రజలు బాహటంగానే వ్యక్తం చేస్తున్నారు. చూడాలి మరి నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలలో ప్రజలు సర్వేకు ఎంత మేరకు సహకరిస్తారో.

### సంక్షేమ పథకాలలో కోత విధిస్తారేమో...?

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వే గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలో సజావుగా సాగుతుందని అధికారులు తెలుపుతున్నప్పటికీ క్షేత్ర స్థాయి పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయని సమాచారం. ప్రధానంగా ఆధార్, ఫోన్ నెంబర్, ఆర్థిక, వృత్తి పరమైన అంశాలను అడుగుతుండటంతో ప్రభుత్వం మదిలో ఏదో బూడుబుటాని ఉందేమోనన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తుండటం విశేషం. దీంతో ప్రజలు సర్వేకు పూర్తి స్థాయిలో సహకరించేందుకు నిరాకరిస్తున్నారని సమాచారం. కొన్ని గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, ఇండిపెండెంట్ హౌస్ లలో ఉండే వారు అధికారుల ముఖంపైనే డోర్లు వేస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారు చెప్పిన వివరాలను సగం వరకు నమోదు చేసుకొని, మిగతావి నమోదు చేయకుండానే వెనుతిరుగుతున్నారని తెలుస్తుంది.కొన్ని చోట్ల ఉన్నతాధికారులు వెళితే సమాచారం ఇస్తున్నప్పటికీ కొన్నిచోట్ల సమాచారం ఇవ్వడం లేదని సమాచారం. బిల్ కలెక్టర్లు, చిన్న స్థాయి అధికారులకు పలు చోట్ల చేదు అనుభవాలు ఎదురవుతున్నాయని అంటున్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధానంగా అధికారులు ఉన్నప్పటికీ అధికారులకు చేదు అనుభవం ఎదురైందని విశ్వసనీయంగా తెలుస్తుంది. ఈ విషయంపై అధికారులు ఎక్కడ బయట పడకపోయినప్పటికీ మున్సిపాలిటీలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. అధికారులు సర్వే చేస్తున్న నేపథ్యంలో ప్రజలు సకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కానీ చాలా చోట్ల అధికారులు సహకరించడం లేదని వినికిడి. పథకాలలో కోత విధించేందుకు సర్వే చేస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో నానాటికి బలపడితే ప్రభుత్వం చేపట్టిన సర్వే ఉద్దేశ్యం దారితప్పి సర్వే లక్ష్యాన్ని పూర్తి చేయకుండానే పశ్చార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు.

# మెడికల్ షాపుల్లో దాడులు..

- అధికారులకు దిమ్మతిరిగే షాక్

**హైదరాబాద్, నవంబర్ 13 (ప్రజాక్షేత్రం):**



రాష్ట్రంలో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అథారిటీ అధికారులు బుధవారం మెరుపు దాడులు చేపట్టారు. మెడిసిన్స్ ఎక్కువ ధరకు అమ్ముతున్న మెడికల్ షాప్స్‌పై అధికారులు తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా మెడికల్ షాప్స్ నడిపిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కామారెడ్డి, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. అనుమతులు లేని డ్రగ్స్‌ను ఆయుర్వేద రూపంలో రోగులకు మెడికల్ షాప్ యాజమానులు విక్రయిస్తున్న వైనాన్ని అధికారులు గుర్తించారు. షాపుల్లో దాడులు చేస్తున్న అధికారులకు షాకింగ్ విషయాలను కనుగొన్నారు. హై బ్లడ్ ప్రెషర్ కోసం నార్కోటిక్ టాబ్లెట్స్, కిడ్నీ స్టోన్స్ కోసం ధవ సిరప్, డయాబెటిస్ కోసం డికో టాబ్లెట్స్ లాంటి స్టెరాయిడ్స్‌ను డాక్టర్ ప్రెస్కిప్షన్ లేకుండా మెడికల్ షాప్ నిర్వాహకులు విక్రయిస్తున్నట్లు తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు కనిపెట్టారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 21,639 చోట్ల డ్రగ్స్ స్టేట్ విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. 346 మెడికల్ షాప్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్‌పై స్టేట్ కంట్రోల్ అధికారులు యాక్షన్ తీసుకున్నారు. సూర్యాపేటలోని ఎర్ర పహాడ్‌లో ఇల్లీగల్‌గా నడిపిస్తున్న మెడికల్ షాప్‌ను డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు సీజ్ చేశారు. అలాగే భూదాన్ పోచంపల్లి దేశ్ముఖి విలేజ్‌లో ఆర్ఎంపీ దగ్గర 30 రకాల నకిలీ మందులను సీజ్ చేశారు.

### మంత్రి ఆదేశాల మేరకు..

నకిలీ మెడిసిన్స్ తయారు చేసే వారిపై వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవలే ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మెడికల్ షాప్స్‌తో పాటు ఫార్మా ఇండస్ట్రీస్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ మెడికల్ హాల్స్‌లో విస్తృతంగా తనిఖీలు చేయాలని మంత్రి సూచించారు. అవసరమైతే అదనపు డ్రగ్ ఇన్స్పెక్టర్లను నియమించుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమారుతున్న వారిపై ఉక్కు పాదం మోపాలని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అధికారులు విస్తృతంగా దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో అనేక షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా దాడులు కొనసాగుతాయని వారు చెప్పారు. అనుమతులు లేని డ్రగ్స్‌ను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు స్పష్టం చేశారు. అధికారుల దాడులతో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న నిర్వాహకుల్లో వణుకుమొదలైంది.

## బంగారు పడగ పాము.. చూడడానికి ఎగబడుతున్న స్థానికులు



**ప్రజాక్షేత్రం, వెబ్‌డెస్క్: విశాఖపట్నం**

విశాఖపట్నంలోని యారాడ నేవీ ఉద్యోగుల క్వార్టర్స్‌లో అరుదైన నాగు పాము కనిపించింది. ఈ పాము పడగ మొత్తం బంగారు వర్ణంలో కనిపిస్తుంది. పడగకు ముందు వెనుక మాత్రమే గోల్డ్ కలర్‌లో, మిగతా భాగం మొత్తం సాధారణంగా ఉండటం విశేషం. అయితే ఈ ఆశ్చర్యకరమైన పాము ఓ ఉద్యోగి కార్ షెడ్‌లో దర్శనమిచ్చింది. కారు బయటకు తీస్తున్న సమయంలో ఈ పామును చూసిన సదరు ఉద్యోగి స్నేక్ క్యాచర్ నాగరాజుకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న నాగరాజు ఈ పామును చూసి ఆశ్చర్యపోయాడు. ఈ క్రమంలో ఆ పామును బంధించారు. ఈ అరుదైన పాము ను స్థానికులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం స్నేక్ క్యాచర్ నాగరాజు ఈ పామును జనావాసాలకు దూరంగా వదిలిపెట్టారు. కాగా, ఇలాంటి పాములు చాలా అరుదుగా కనిపిస్తాయని, తొమ్మిదేళ్ల క్రితం ఇలాంటి పామును చూశానని స్నేక్ క్యాచర్ నాగరాజు చెప్పారు. స్వర్ణ నాగుగా పేరుగాంచిన ఈ పాము ఎడారి ప్రాంతంలో నివసిస్తూ ఉంటుంది. ప్రధానంగా ఆఫ్రికాలో ఈ జాతి పాములు ఎక్కువగా కనిపిస్తాయి. దీని శాస్త్రీయ నామం కేప్ కోబ్రా. పసుపు కోబ్రా అని కూడా పిలుస్తారు. ఇది దక్షిణాఫ్రికా ఎడారి, సెమీ ఎడారి ప్రాంతాలతో నివసించే అత్యంత విషపూరితమైన నాగుపాము జాతికి చెందినదని స్నేక్ క్యాచర్ చెబుతున్నారు.

గురువారం 14 నవంబర్ 2024

ప్రజాక్షేత్రం




## ఆ టైంలో గుండె రాయి చేసుకున్నా..!



ప్రేమ ఓ అద్భుతమైన అనుభూతి అయితే ఈ ప్రేమలో పడి విజయాన్ని సాధించిన వారు కొందరైతే ప్రేమ వల్ల ప్రేమించిన వారి వల్ల విరహ వేదన పొందిన వారు కొందరు. ఏ ఏజ్ లో వారైనా ప్రేమానుభూతి పొంది అది దక్కక పోతే వచ్చే బాధని అనుభవిస్తేనే తెలుస్తుంది. ఐతే తనకు అలాంటి ఒక ఫెయిల్యూర్ లవ్ స్టోరీ ఉందని చెబుతుంది అందాల భామ కథానాయిక రాశి ఖన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రాశి ఖన్నా అప్పటి నుంచి తన మార్క్ నటనతో ఆకట్టుకుంటూ వస్తుంది. తెలుగులో స్టార్ రేంజ్ కి వెళ్లలేకపోయింది కానీ ఒక మోస్తారు ఇమేజ్ తో నెట్టుకొస్తుంది. తెలుగుతో పాటు తమిళ హిందీ భాషల్లో కూడా రాశి ఖన్నా రాణిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు ది సబర్మతీ రిపోర్ట్ సినిమాలో నటించింది. విక్రాంత్ మస్సే లీడ్ రోల్ లో నటించిన ఈ సినిమాను రంజన్ చందేల్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమా ప్రమోషన్స్ లో రాశి ఖన్నా తన కెరీర్ ఇంకా పర్సనల్ లైఫ్ విషయాలను షేర్ చేసుకుంది. సౌత్ లో ఎన్నో సినిమాలు చేశా నటిగా తన అసలు ప్రయాణం మొదలైంది అక్కడే.. ఊహలు గుసగుసలాడే తర్వాత తిరుపతి వెళ్తే తనని అక్కడ జనాలు గుర్తించి తన చుట్టూ మూగారు. ఆ టైం లో తనకు ఏం జరుగుతుందో అర్థం కాలేదని మేనేజర్ చెప్పాక కానీ వాళ్లంతా తన కోసమే వచ్చారని అర్థం కాలేదని అన్నది రాశి ఖన్నా. అంతేకాదు పర్సనల్ గా తాను ఎమోషనల్ పర్సన్ అని. ఒకసారి ప్రేమలో కూడా ఫెయిల్ అయ్యానని అన్నది రాశి ఖన్నా. ఆ టైంలో తను చాలా బాధపడ్డానని మానసికంగా కుంగిపోయా ఆ తర్వాత తనను తానే మార్చుకుని స్ట్రాంగ్ గా మారానని చెప్పింది రాశి ఖన్నా. సెలబ్రిటీస్ అయినంత మాత్రాన వారికి లవ్ స్టోరీస్ ఉండవని కాదు. ప్రేమ ఎవరికైనా ఒకటే కదా.. బాధ కూడా ఒకటే. ఐతే కెరీర్ మీద దృష్టి పెట్టి తన ఫెయిల్యూర్ లవ్ ని మర్చిపోయానని చెప్పింది రాశి ఖన్నా. సినిమాల పరంగా సక్సెస్ రేటు ఎక్కువ లేకపోయినా రాశి ఖన్నా సౌత్ ఆడియన్స్ ని తన యాక్టింగ్ తో పాటు గ్లామర్ తో కూడా అలరిస్తుంది. ఐతే కెరీర్ ని స్ట్రాంగ్ చేసే మంచి పాత్రల కోసం ఎదురుచూస్తున్న అమ్మడికి అలాంటి ఛాన్స్‌లు రావట్లేదని చెప్పొచ్చు.

## కంగువా.. రిలీజ్‌లో టెన్షన్ టెన్షన్!



కోలీవుడ్ నుంచి నవంబర్ 14న రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'కంగువా'పై దేశ వ్యాప్తంగా బజ్ ఉంది. ముఖ్యంగా తమిళం, తెలుగు భాషలలో ఈ సినిమాపైనే ఎక్కువ క్రేజ్ ఉంది. దీనికి కారణం సూర్య మాస్ ఇమేజ్ అని చెప్పొచ్చు. అలాగే పీరియాడికల్ జోనర్ లో యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో వస్తోన్న ఈ సినిమాని విజువల్ స్పెక్టక్యులర్ గా డైరెక్టర్ శివ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చిన ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ ప్రమోషన్స్ కూడా చాలా అగ్రెసివ్ గా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెలంగాణాలో రిలీజ్ చేస్తోంది. భారీ ధరకి ఈ మూవీ నైజాం రైట్స్ ని మైత్రీ వారు సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాకి తెలంగాణాలో థియేటర్స్ సమస్య వచ్చినట్లు తెలుస్తోంది. రిలీజ్ కి ఇంకా ఒక్క రోజు మాత్రమే ఉంది. అయితే మైత్రీ మూవీ మేకర్స్ వారు తీసుకున్న నిర్ణయం వలన మల్టీ ప్లెక్స్ లలో సినిమా విడుదల కాకపోవచ్చని అనుకుంటున్నారు. %రూశ్రీంశీ =ఖుుం% – అంబానీ కోడలు ఇలాంటి ఫన్ లైఫ్‌లో అనుభవించి ఉండదు నిజానికి థియేటర్స్ లో సినిమాలని షేరింగ్ మీద డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తూ ఉంటారు. వచ్చిన కలెక్షన్స్ లో థియేటర్ ఓనర్స్ కి అలాగే డిస్ట్రిబ్యూటర్స్ కి పర్సెంటేజ్ షేరింగ్ ఉంటుంది. అయితే 'కంగువా' చిత్రాన్ని మైత్రీ మూవీ రెంటల్ విధానంలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అంటే ఈ సినిమా ఎన్ని రోజులు థియేటర్స్ లో ప్రదర్శిస్తే అన్ని రోజులకి రెంట్ ఇస్తారు. ఏ విధానాన్ని ఏషియన్ మూవీస్ తిరస్కరించింది. రెంటల్ విధానంలో అయితే 'కంగువా' రిలీజ్ చేయమని ఏషియన్ మల్టీప్లెక్స్ ఓనర్ స్పష్టంగా చెప్పేశారంట. మిగిలిన ఎగ్జిబిటర్లు కూడా రెంటల్ విధానానికి ఒప్పుకోలేదని టాక్ వినిపిస్తోంది. దీనిపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ రెంటల్ విధానంలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఒకే సారి ఇబ్బంది పడకుండా ఉండటానికి 'కంగువా'ని కూడా అలాగే రిలీజ్ చేసి థియేటర్స్ ఓనర్స్ కి అలవాటు చేయాలని భావించారు. అయితే మైత్రీ వారు తీసుకున్న నిర్ణయాన్ని థియేటర్స్ యజమానులు వ్యతిరేకించడంతో 'కంగువా' రిలీజ్ కి ఊహించని ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఒకవేళ మైత్రీ వారు వెనక్కి తగ్గకపోతే ఏషియన్ మల్టీప్లెక్స్ లలో 'కంగువా'ని ప్రదర్శించే అవకాశం ఉండదని అనుకుంటున్నారు. దీని స్థానంలో వరుణ్ తేజ్ 'మట్కా'కి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణాలోనే ఈ సమస్య ఉంది. దీనికి పరిష్కారం దొరికితే 'కంగువా' రిలీజ్‌కి ఇబ్బంది ఉండదు. లేదంటే నైజాంలో ఈ మూవీ కలెక్షన్స్ డ్రాప్ అయ్యే అవకాశం ఉంటుందని అనుకుంటున్నారు.

## రానా అమెజాన్ షో.. ఈసారి మరింత కొత్తగా..



టాలీవుడ్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ స్టార్స్ లో ఒకరైన రానా అందరూ నడిచే దారిలో నడవడం లేదు. హీరోగా కొంత మార్కెట్ ఉన్నా కూడా ఏది పడితే అది చేయకుండా మనసుకు నచ్చితేనే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడు. ఇక హోస్ట్ గా కూడా ఇప్పటికే అనేక షోలలో ఈవెంట్స్ లో సత్తా చాటాడు. ఫిల్మ్ ఫేర్ అవార్డుల వేడుకలో రానా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అలాగే నెంబర్ వన్ యారీ అంటూ అప్పట్లో ఒక షో చేశాడు. అయితే మళ్ళీ చాలా కాలం తరువాత రానా ఒక స్పెషల్ సెలబ్రేటీ షో ద్వారా హడావుడి చేయబోతున్నాడు. తెలుగు సినిమా ప్రేక్షకుల కోసం ప్రైమ్ వీడియో నుండి మరొక ప్రత్యేకమైన షో రాబోతోంది. నవంబర్ 23 నుండి 'ది రానా దగ్గుబాటి షో' ప్రైమ్ వీడియోలో ప్రేక్షకులను అలరించనుంది. ఈ షో రానా స్పిరిట్ మీడియా బ్యానర్‌పై నిర్మితమైంది. ఎనిమిది ఎపిసోడ్‌ల సిరీస్‌లో టాలీవుడ్ ప్రముఖులు తన జీవితంలో వ్యక్తిగత క్షణాలను పంచుకోనున్నారు. దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య, సిద్దు జొన్నలగడ్డ, శ్రీలీల, నాని, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి టాప్ సెలబ్రిటీలు ఈ షోలో పాల్గొంటారు. సాధారణంగా టాక్ షోల్లో కనిపించే కార్యక్రమాలకు భిన్నంగా, ఈ షోలో నిజ జీవిత కథలు, ఆసక్తికరమైన ఆటలు, మనసుకు హత్తుకునే సంభాషణలు ఉంటాయని తెలుస్తోంది. రానా దగ్గుబాటి మిత్రులతో సరదాగా గడుపుతూ వారి జీవితంలోని ఇతర కోణాలను మన ముందుకు తీసుకురానున్నాడు. ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్ విడుదలవుతుందని, ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలలో అందుబాటులో ఉంటుందని ప్రైమ్ వీడియో ప్రకటించింది. ప్రైమ్ వీడియో ఇండియా ఒరిజినల్స్ అధిపతి నిఖిల్ మధోక్ మాట్లాడుతూ, "రానా సహజమైన చమత్కారంతో, నిజాయతీతో పర్సనల్ టచ్ ఇవ్వగలడని, ఈ షో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్న నమ్మకముంది" అని పేర్కొన్నారు. ఇక రానా మాట్లాడుతూ, నిజమైన అనుబంధాల గురించి మిత్రులతో సరదాగా నవ్వుతూ, కొత్త అనుభవాలను పంచుకోవడమే ఈ షో ప్రత్యేకత. ప్రియమైన ప్రేక్షకులు ఈ షోలోని అనూహ్యమైన, సరదా క్షణాలను ఆస్వాదించాలి" అని కోరుకుంటున్నాను అని రానా తెలిపారు. టాక్ షోలపై కొత్త కోణంతో రానా దగ్గుబాటి రూపొందించిన ఈ షో, టాలీవుడ్ స్టార్ల జీవితాలను డిఫరెంట్ గా చూపించనుందని అర్థమవుతుంది.

## కృతి సక్సెస్ పార్టీలో ముద్దుగుమ్మలు



టాలీవుడ్‌లో పదేళ్ల క్రితం మహేష్ బాబు మూవీ '1 నేనొక్కడినే' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కృతి సనన్. మొదటి సినిమా నిరాశ పరచడంతో బాలీవుడ్‌లో ఈ అమ్మడు ప్రయత్నాలు మొదలు పెట్టింది. హిందీలోనూ మొదట ప్రేక్షకుల ఆధరణకు నోచుకోని కృతి సనన్ ఈ మధ్య కాలంలో బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తూ వస్తోంది. ప్రభాస్‌తో కలిసి ఆదిపురుష్ సినిమాలో సీతాదేవి పాత్రలో నటించడం ద్వారా చాలా కాలం తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. లేడీ ఓరియంటెడ్ సినిమాలను వరుసగా చేస్తున్న కృతి సనన్ తాజాగా 'దో పత్తి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దో పత్తి' సినిమాలో కృతి సనన్ అక్క చెల్లి పాత్రల్లో నటించింది. డ్యూయెల్ రోల్‌లో నటించడంతో పాటు స్వయంగా ఈ సినిమాను నిర్మించడం జరిగింది. అక్టోబర్‌లో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన దో పత్తి సినిమాకు మంచి స్పందన దక్కింది. కృతి సనన్ నటనకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. అంతే కాకుండా సినిమా ఒక మంచి మెసేజ్ తో కూడినదిగా అభినందనలు దక్కించుకుంది. అందుకే కృతి సక్సెస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది. బాలీవుడ్‌కి చెందిన ప్రముఖులు ఇలా సినిమాలు హిట్ అయినప్పుడు సక్సెస్ పార్టీలు చేసుకోవడం చాలా కామన్‌గా జరుగుతూ ఉంటుంది. కృతి ఇచ్చిన 'దో పత్తి' సక్సెస్ పార్టీలో బాలీవుడ్‌కు చెందిన స్టార్ సీనియర్ హీరోయిన్స్‌తో పాటు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం అయిన టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ రకుల్ ప్రీత్ సింగ్, తమన్నా, ప్రగ్యా జైస్వాల్ లు పాల్గొన్నారు. వీరిద్దరితో కృతి శెట్టి కలిసి దిగిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో కృతికి ఉన్న బెస్ట్ ఫ్రెండ్స్ లో తమన్నా, రకుల్ ప్రీత్ సింగ్ ముఖ్యులు అంటూ ఆమె సన్నిహితులు చెబుతున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఇలా ఒకరిపై ఒకరికి కోపం లేకుండా అంతా కలిసి ఇలా పార్టీలు చేసుకోవడం మంచి పరిణామం అని, ఇలాంటిదే తెలుగు హీరోయిన్స్ ల్లో కూడా ఉండాలనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దో పత్తి సినిమాలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింసను గురించి చూపించడం జరిగింది. శశాంక చతుర్వేది దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. అక్కా చెల్లెల్లు ఒకే వ్యక్తిని ప్రేమించడం, ఆ తర్వాత వారిలో ఒకరు అతడిని పెళ్లి చేసుకోవడంతో కథ మొదలు అవుతుంది. పెళ్లి చేసుకున్న తర్వాత గృహ హింసకు గురి అయ్యే సోదరి కోసం మరో సోదరి ఏం చేస్తుంది. చివరకు కథ ఎలాంటి మలుపులు తీసుకుని ముగుస్తుంది అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమాలో కాజోల్ కీలక పాత్రలో నటించి మెప్పించింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330